# Telephone conversation between External Affairs Minister and State Councilor & Foreign Minister of China, H.E. Mr. Wang Yi

April 30, 2021

---

# విదేశీ వ్యవహారాల మంత్రి మరియు చైనా స్టేట్ కౌన్సిలర్ & విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ వాంగ్ యీ మధ్య టెలిఫోన్ సంభాషణ

ఏప్రిల్ 30, 2021

చైనా స్టేట్ కౌన్సిలర్ మరియు విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ వాంగ్ యీతో విదేశీ వ్యవహారాల మంత్రి ఈ రోజు సాయంత్రం ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌కు తమ సానుభూతి అలాగే సంఘీభావాన్ని తెలియజేసేందుకు చైనా పక్షం అభ్యర్థన మేరకు ఈ ఫోన్ సంభాషణ ఏర్పాటు చేయబడింది.

విదేశాంగ మంత్రి వాంగ్ యీ సానుకూల వైఖరికి విదేశీ వ్యవహారాల మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే భారత్‌లో కోవిడ్-19 మహమ్మారి సెకండ్ వేవ్ కారణంగా తలెత్తిన సవాళ్లను ఎదుర్కోవడానికి జరుగుతున్న ప్రయత్నాలను ఆయనకు వివరించారు. ఈ సవాలు నుంచి బయటపడేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన చెప్పారు.

దీనికి సంబంధించి భారతీయ సంస్థలు ఇప్పటికే అవసరమైన ఉత్పత్తులు అలాగే ముడి వస్తువులను చైనా సరఫరాదారుల నుంచి వాణిజ్యపరంగా కొనుగోలు చేసే ప్రక్రియను ప్రారంభించిన విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రి ప్రధానంగా పేర్కొన్నారు. వివిధ రవాణా కారిడార్లు మరియు కార్గో విమానాల రాకపోకలను తెరిచి ఉంచడాన్ని కొనసాగిస్తేనే ఈ ప్రక్రియ చేపట్టడానికి వీలవుతుందని అలాగే అవసరమైన లాజిస్టిక్స్ తోడ్పాటు వేగంగా లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కోవిడ్-19 మహమ్మారి వంటి తీవ్రమైన సవాళ్ల విషయంలో ముఖ్యమైన అంతర్జాతీయ సహకారం అవసరమని మంత్రి ఉద్ఘాటించారు.

కోవిడ్-19ను మానవాళికి ఉమ్మడి శత్రువుగా విదేశాంగ మంత్రి వాంగ్ యీ అభివర్ణించారు అలాగే సమిష్టి ప్రతిస్పందనపై సమన్వయం అవసరమని అంగీకరించారు. భారత ప్రభుత్వ ప్రయత్నాలకు చైనా మద్దతిచ్చిందని ఆయన చెప్పారు అలాగే ఎలాంటి జాప్యం లేకుండా భారతీయ సంస్థలకు అవసరమైన అన్ని వస్తువులను సరఫరా చేసేందుకు భరోసానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆవశ్యకమైన మెటీరియల్స్‌ను

అందించడానికి చైనా కంపెనీలను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. వస్తువుల సరఫరా సజావుగా జరిగే విధంగా విమానాశ్రయాలు, కస్టమ్స్ అలాగే ఎయిర్‌లైన్స్‌కు సూచించనున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. భారత్ నుంచి చార్టర్డ్ విమానాలను స్వాగతిస్తామని అలాగే భారతీయ పక్షం లేవనెత్తిన కొన్ని సమస్యలను తక్షణం పరిష్కరిస్తామన్నారు. చైనా ప్రభుత్వం నుండి ఇంకా ఎలాంటి సహాయం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు విదేశాంగ మంత్రి వాంగ్ యీ తెలిపారు.

తూర్పు లద్ధాఖ్‌లోని లైన్ ఆఫ్ యాక్సువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి ఘర్షణాత్మక పాయింట్ల నుంచి బలగాలను వెనక్కి తీసుకోవడానికి సంబంధించిన అపరిష్కృత అంశాల గురించి కూడా ఇరువురు మంత్రులు చర్చించారు. బలగాల ఉపసంహరణ ప్రక్రియను ఈ ఏడాది ఆరంభంలో మొదలుపెట్టగా, అది ఇంకా పూర్తి కాలేదని విదేశీ వ్యవహారాల మంత్రి తెలియజేశారు. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తికావడం అత్యవసరమని ఆయన ఉద్ఘాటించారు. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి మరియు ప్రశాంతతలను పూర్తిగా పునరుద్ధరించడం అనేది ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతికి దోహదం చేస్తుందని చెప్పారు. ఈ విషయానికి సంబంధించి అధికారిక స్థాయిలో మరిన్ని చర్చలను కొనసాగించేందుకు ఇరువురు మంత్రులు అంగీకరించారు.

సమీప భవిష్యత్తులో భారత్ అధ్యక్షతన జరగాల్సి ఉన్న బ్రిక్స్ మరియు విదేశాంగ మంత్రుల యొక్క ఆర్ఐసీ సమావేశాలపై సంక్షిప్త చర్చతో ఈ టెలిఫోన్ సంభాషణ ముగిసింది. ఈ కార్యక్రమాల్లో తాను పాల్గొనడాన్ని విదేశాంగ మంత్రి వాంగ్ యీ ధ్రువీకరించారు.

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 30, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.